కండక్టర్‌పై దాడికి పాల్పడిన
మహిళ అరెస్ట్

సమీనాబేగం

మన్సూరాబాద్, ఫిబ్రవరి 4 : ఆర్టీసీ బస్సు కండక్టర్‌ను అసభ్య పదజాలంతో దూషించి దాడికి పాల్పడిన మహిళను ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. జనవరి 25న ఉదయం హయత్‌నగర్ డిపో-1కు చెందిన ఆర్టీసీ బస్సు హయత్‌నగర్ నుంచి అష్టలక్ష్మిగుడికి బయలుదేరింది. ఉదయం 5:30 గంటల సమయంలో ఎన్టీఆర్‌నగర్ మార్కెట్ ఎదురుగా ఉన్న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద అంబర్‌పేటకు చెందిన సమీనాబేగం (28) బస్సు ఎక్కింది. మహిళ వద్ద ఐడీ ప్రూఫ్ లేకపోవడంతో కండక్టర్ వి.గంగాధర్ టికెట్ తీసుకోవాలని కోరగా.. వాగ్వివాదానికి దిగి కాలుతో తన్నుతూ చేయి చేసుకుంది. డిపో-1 మేనేజర్ జలగం విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సమీనాబేగంను ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

సీబీఐ, ఈడీలతో సైబర్ పోలీసులకు శిక్షణ

- బాధితులకు న్యాయం జరగాలి
- నేరగాళ్లకు భయం పుట్టించడమే లక్ష్యంగా చర్యలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 4 (నమసే తెలంగాణ) : సైబర్ మోసాలను కట్టడి చేసేందుకు హైదరాబాద్ పోలీసులు చర్యలను వేగవంతం చేశారు. సైబర్ నేరగాళ్లు ప్రజలకు మోసగించేందుకు వాడుతున్న ఖాతాను పట్టుకునేందుకు సిబ్బందికి జాతీయ దర్యాప్తు సంస్థల నుంచి శిక్షణ ఇప్పించేందుకు సిద్ధమవుతున్నారు. ఆర్థిక పరమైన లావాదేవీలకు సంబంధించిన అంశాల దర్యాప్తులో సీబీఐ, ఈడీలకు పట్టున్నందున వారితో సైబర్ క్రైం పోలీసులకు శిక్షణ ఇప్పించాలని ప్లాన్ చేస్తున్నారు. ములాల వరకు వెళ్లి నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుందని, సైబర్‌నేరగాళ్లలో భయం ఉంటుందని, ఇందులో భాగంగానే సిబ్బందికి జాతీయ దర్యాప్తు సంస్థల అధికారులతో శిక్షణ ఇప్పించేందుకు హైదరాబాద్ జాయింట్ సీపీ(క్రైమ్స్) ఏవీ రంగనాథ్ చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తున్నది.

రూటు మార్చిన చైనా సైబర్ చీటర్స్

ఎయిర్‌పోర్టులోనే ఇండియన్ పార్టనర్ ఎంపిక

సిటీబ్యూరో, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ) : ఎయిర్ పోర్టులోనే చైనా సైబర్ నేరగాళ్లు తమకు భారత్‌లో కావాల్సిన నెట్‌వర్క్‌ను ఎంపిక చేసుకుంటున్నారు. భారతదేశంలో జరుగుతున్న ఇన్వెస్ట్‌మెంట్ మోసాలకు సంబంధించిన నేరాలలో చైనా సైబర్ నేరగాళ్ల హస్తమున్నట్లు గతంలోనే వెల్లడైంది. గతంలో ఒకరిద్దరు చైనీయులను సైతం సైబర్‌నేరాలలో తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. దీంతో నేరగాళ్లు మరింత అప్రమత్తమయ్యారు. వివిధ వ్యాపారాల నిమిత్తం చైనా, హంకాంగ్, దుబాయ్‌కి వెళ్లే భారతీయులతో ఎయిర్ పోర్టులోనే మాట్లాడుతూ వారికి తమ బిజినెస్ వ్యూహాలను వివరిస్తూ సరికొత్త పంథాలో తమ వ్యాపార భాగస్వాములను ఎంచుకుంటున్నట్లు పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చింది. చైనీయులతో చేతులు కలిపే వారు భారతదేశంలో కాల్ సెంటర్లు, బ్యాంకు ఖాతాల ఏజెంట్లను చూసి పెడుతూ ఆయా ఖాతాలలో డిపాజిట్ అయ్యే సొమ్ము విదేశాలకు చేర్చించే బాధ్యతను ఇంట్లో కూర్చొని అంతా అన్‌లైన్‌లోనే చేస్తున్నారు. అయితే చైనీయులతో చేతులు కలిపే ప్రధాన భాగస్వాములు ఎక్కువగా తమ వ్యవహారాలన్నీ దుబాయ్, హంకాంగ్ వంటి ఇతర దేశాల నుంచి చేస్తున్నారు. విదేశాలలో ఉంటూ ఇక్కడ తమ వ్యవహారాలను నిర్వహించే వారిలో ఒక నెట్ వర్క్, మరో నెట్ వర్క్ తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

మెట్టుగూడలో రెడీమిక్స్ వాహనం బీభత్సం

- ట్రాఫిక్ లేకపోవడంతో తప్పిన పెనుప్రమాదం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 4 : ఆదివారం తెల్లవారుజామున మెట్టుగూడ ప్రధాన రోడ్డుపై రెడీమిక్స్ వాహనం బీభత్సం సృష్టించింది. నాచారం ప్లాంట్ నుంచి హైటెక్ సిటీలో నిర్మాణానికి లోడ్‌తో వెళ్తున్న రెడ్‌మిక్స్ వాహనం డ్రైవర్ నిర్లక్ష్యంగా మితిమీరిన వేగంతో దూసుకువచ్చి డివైడర్‌ను ఢీకొట్టి పల్టీ కొట్టింది. ఆ సమయంలో ట్రాఫిక్ రద్దీ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న చిలకలగూడ ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అప్పటికే డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు తెలిపారు. వాహన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రెడీమిక్స్ డ్రైవర్లపై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 4 : నిబంధనలకు విరుద్ధంగా పగటిపూట నగరంలోని రోడ్లపై సంచరిస్తూ ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్న రెడీమిక్స్ వాహనాలపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. గత కొంతకాలంగా నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతుండటంతో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం జూబ్లీహిల్స్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 10 రెడీ మిక్స్ వాహనాలు నో ఎంట్రీ సమయంలో వచ్చినట్లు గుర్తించారు. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీధర్ ఫిర్యాదు మేరకు 10 జేసీబీల డ్రైవర్లతోపాటు యాజమాన్యాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చదివేది హోటల్ మేనేజ్‌మెంట్..
చేసేది గంజాయి విక్రయం

- నలుగురు నిందితులు అరెస్టు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 4 : గంజాయి విక్రేతలను ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా, కనగల్ మండలం, లచ్చిగూడెంకు చెందిన గజ్జి సాయిశ్రీకాంత్ (21) ప్రస్తుతం ఎల్బీనగర్‌లో ఉంటూ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్నాడు. నల్గొండ జిల్లా, తిరుమలగిరి, కొంపల్లికి చెందిన తుడుం ధనుంజయ్ (19) ప్రస్తుతం మన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్‌లో ఉంటూ కారు మెకానిక్‌గా పని చేస్తున్నాడు. జగిత్యాల జిల్లా, కొడిమ్యాలకు చెందిన అడ్లగట్ట హర్షన్ (21) ప్రస్తుతం టీకేఆర్ కమాన్ సమీపంలోని సిద్ధి వినాయక హాస్టల్‌లో ఉంటూ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా, కల్వకుర్తి, ఉరుకొండ గ్రామానికి చెందిన లింగేశ్వర్ మల్లికార్జున్ (20) ప్రస్తుతం టీకేఆర్ కమాన్ సమీపంలోని సిద్ధివినాయక హాస్టల్‌లో ఉంటూ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్నాడు. గజ్జి సాయిశ్రీకాంత్, తుడం ధనుంజయ్, అడ్లగట్ట హర్షన్, లింగేశ్వర్ మల్లికార్జున్ స్నేహితులు. జల్సాలకు అలవాటు పడిన గజ్జి సాయిశ్రీకాంత్, తుడుం ధనుంజయ్ తమకు తెలిసిన మరో ఇద్దరి వద్ద గంజాయి కొనుగోలు చేసి అడ్లగట్ట హర్షన్, లింగేశ్వర్ మల్లికార్జున్‌కు విక్రయిస్తున్నారు. గంజాయి క్రయవిక్రయాలు జరుపుతున్న తెలుసుకున్న ఎల్బీనగర్ పోలీసులు శనివారం సాయంత్రం మన్సూరాబాద్ రోడ్డులోని హెచ్‌పీ పెట్రోల్ పంపు వద్ద నలుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.32,500 వేల విలువైన 1.30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 2 బైకులు, 2 సెల్‌ఫోన్లను సీజ్ చేశారు. కేసుతో ప్రమేయమున్న మరో ఇద్దరు పరారీలో ఉన్నారు.

గంజాయి విక్రేతలు అరెస్టు

కార్వాన్, ఫిబ్రవరి 4 : గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను టప్పాచబుత్రా పోలీసులు అరెస్టు చేశారు. ఏసీపీ ఎంఏ.జావిద్ తెలిపిన వివరాల ప్రకారం.. నట్‌రాజ్ నగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఇసాక్(33) కార్పెంటర్, ఇసాముద్దీన్ (26) ఫర్నిచర్ వర్క్ చేస్తుంటారు. కాగా గత ఏడు నెలల కిందట మహ్మద్ ఇసాక్ ఒరిస్సాకు చెందిన ఫర్నిచర్ కార్మికుడిగా పని చేసే రాజును కలిశాడు. ఈ క్రమంలో ఒరిస్సాలో గంజాయి రూ.4వేలకు కిలో లభిస్తుందని నగరానికి తీసుకువచ్చి ఎక్కువ ధరకు అమ్మి పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని పథకం వేశారు. వీరితో ఈ కేసులో ఏ-2గా ఉన్న ఇసాముద్దీన్ కూడా కలిశాడు. ముగ్గురు కలిసి గంజాయి విక్రయిస్తుండగా సౌత్ వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, టప్పాచబుత్రా పోలీసులు పట్టుకొని 68 కేజీల గంజాయితో పాటు 5 మొబైల్ ఫోన్లు, ఇన్నోవా కారు, ఆక్టివా ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. రాజు పరారీలో ఉన్నట్లు ఏసీపీ జావిద్ తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ నీహెచ్.శ్రీనివాస్, డీఐ ఆసిఫ్, ఎస్‌ఐలు ఆమ్జద్ షరీఫ్, అంబేద్కర్ పాల్గొన్నారు.

కారులో మృతదేహం.. పుప్పాలగూడలో కలకలం

బొద్దుల రమేశ్ (ఫైల్)

మణికొండ, ఫిబ్రవరి 4 : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పుప్పాలగూడ గోల్డెన్ టెంపుల్ ప్రాంతంలో ఓ వ్యక్తి మృతదేహం ఉన్నదని స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పుప్పాలగూడ ప్రాంతానికి చెందిన బొద్దుల రమేశ్ (38)గా గుర్తించారు. మణికొండ ప్రాంతానికి చెందిన వెంకటేశ్, శ్రీకాంత్‌రెడ్డిలతో కలిసి బొద్దుల రమేశ్ తన కారులో ఈ నెల 3న ఉదయం యాదగిరిగుట్టకు వెళ్లా. మార్గ మధ్యలో ముగ్గురు స్నేహితులు కలిసి మద్యం సేవించారు. రాత్రి 7 గంటల ప్రాంతంలో పుప్పాలగూడ గోల్డెన్ టెంపుల్ ప్రాంతానికి చేరుకున్నారు. కారులో పెట్రోల్ అయిపోవడంతో దారి మధ్యలోనే కారును నిలిపి వెంకటేశ్, శ్రీకాంత్‌రెడ్డిలను అక్కడ నుంచి పంపించి, రమేశ్ కారులోనే పడుకున్నాడు. ఉదయం గమనించిన మున్సిపల్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని పోస్టుమార్టం నివేదిక ఆధారం కేసు దర్యాప్తు చేస్తామని సీఐ హరికృష్ణారెడ్డి తెలిపారు.

రోడ్డుప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 4 : గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ ప్రకాశ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురంలో నివాసముండే సిద్దుగోని సాయిరాం(23) ఆదివారం ఉదయం విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా మలక్‌పేట వద్దకు రాగానే గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రి మృతి చెందాడనే బాధతో కూతురు..

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 4 : తండ్రి మృతిచెందాడని మనస్తాపానికి గురైన ఓ మహిళ ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని తీవ్ర గాయాలపాలై మృతి చెందిన సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ కాశీవిశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్‌నగర్ గుర్రంగూడకు చెందిన సంధ్యారాణి (33) గృహిణి. ఈ నెల 1న ఆదిత్యనగర్ గుర్రంగూడలో నివాసముంటున్న తన తండ్రి కోటిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి మృతి చెందడంతో తీవ్ర మనస్తాపానికి గురైన సంధ్యారాణి ఆదివారం ఉదయం ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని మృతి చెందింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆయుర్వేదం పేరిట.. రూ.1.10 లక్షలు స్వాహా

వెంగళరావునగర్, ఫిబ్రవరి 4 : నేత్ర సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఓ వ్యక్తి నుంచి ఆయుర్వేద మందు పేరిట రూ.1.10 లక్షలు స్వాహా చేసిన ఆమీర్‌పేట్‌లోని బాలాజీ ఆయుర్వేదిక్ కేంద్రం నిర్వాహకుడిపై ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ సతీష్ కథనం ప్రకారం.. సోమాజిగూడకు చెందిన నోవార్టిస్ సంస్థ మాజీ సీఈఓ డాక్టర్ పాండు రంగారావు (75) ఓక్యులర్ మైస్తేనియా గ్రానిస్ అనే నేత్ర సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడ ఓ గుర్తు తెలియని వ్యక్తి పరిచయమై తన తండ్రి కూడా ఇదే తరహా సమస్యతో బాధపడుతుండేవారని, ఆయుర్వేద మందు వాడడం వల్ల పూర్తిగా నయమై పోయిందని నమ్మించాడు. మందు కోసం ఆమీర్‌పేట్ మెట్రో స్టేషన్ వద్దకు రావాలని సూచించాడు. గత నెల 24వ తేదీన మెట్రో స్టేషన్ వద్దకు వచ్చిన డాక్టర్ పాండురంగారావు నుంచి ఆమీర్‌పేట్‌లోని బాలాజీ ఆయుర్వేద కేంద్రం నిర్వాహకుడైన రాజీవ్, ఇతర సిబ్బంది కలిసి రూ.1.10 లక్షల నగదు తీసుకుని ఆయుర్వేద ఔషధమని చెప్పి ఓ తైలాన్ని అంటగట్టారు. అయితే వారిచ్చిన మందు పనిచేయకపోవడంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

అద్దె కారుతో పరార్

వెంగళరావునగర్, ఫిబ్రవరి 4 : మరొకరి ఆధార్ గుర్తింపుతో జూమ్ యాప్‌లో కారు అద్దెకు తీసుకొని ఉడాయించిన ఇద్దరిపై ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ సతీష్ కథనం ప్రకారం.. జహీను మాకు చెందిన మహ్మద్ అమేర్ అలీ ఓఎల్ఎక్స్‌లో తన ఆధార్ గుర్తింపు పత్రాన్ని అప్‌లోడ్ చేశాడు. బండ్లగూడ ప్రాంతానికి చెందిన ఉస్మాన్ అలీ, అమేర్ అలీ ఇద్దరు కలిసి మహ్మద్ అమేర్ అలీ ఆధార్‌ను డౌన్‌లోడ్ చేసి అదే కార్డుతో జూమ్ యాప్ ద్వారా మోహన్‌రెడ్డిని నుంచి కారును అద్దెకు తీసుకొని పత్తాలేకుండా పోయారు. మోహన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సికింద్రాబాద్‌లోని తెలంగాణ జ్యూడిషియల్ అకాడమీలో ఆదివారం సుప్రీం కోర్టు మాజీ జస్టిస్ పీవీ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ జడ్జీలు

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

కబడ్డీలో సత్తా చాటిన మహిళల జట్టు

దుండిగల్, ఫిబ్రవరి 4 : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మహిళల జట్టు కాసాని కౌసల్య ముదిరాజు మెమోరియల్ 49వ జాతీయ స్థాయి కబడ్డీ చాంపియన్‌షిప్ - 2024 విజేతగా నిలిచింది. ఆదివారం రాత్రి తమిళనాడు మహిళా జట్టుతో తలపడిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా జట్టు పోటీలో గెలిపొంది మహిళల విభాగంలో విజేతగా నిలిచింది. బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమిలో ఈ నెల 1న మొదలైన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు కొనసాగుతున్నాయి. కాగా పురుషుల విభాగంలో రాజస్తాన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా జట్లు తలపడనున్నాయి. ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన బాలికలు, బాలుర జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కబడ్డీ అసోసియేషన్ డైరెక్టర్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు, అమెచ్యూర్ కబడ్డీ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు కాసాని వీరేశ్ ముదిరాజు, కార్పొరేటర్లు కాసాని సుధాకర్ ముదిరాజు, కాసాని శిరీష, తదితరులు పాల్గొన్నారు.

మేనత్త ఆస్తిపై మేనల్లుడు కన్ను

జీడిమెట్ల, ఫిబ్రవరి 4 : మానసిక వికలాంగురాలైన మేనత్త ఆస్తిని కాజేసేందుకు మేనల్లుడు పథకం పన్నాడు.. వివరాల్లోకి వెళితే.. షాపూర్‌నగర్‌లోని సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన స్వరూప (58), పంబి బాబూలాల్ భార్యాభర్తలు. కాగా స్వరూప మానసిక వికలాంగురాలు కావడంతో ఆమె తండ్రి నేలకంటి పురుషోత్తం వివాహ సమయంలో కుమార్తె పేరు మీద 250 గజాల స్థలం, 10తులాలు ఇచ్చాడు. అయితే స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు వారి పెద్దకుమారుడు దయానంద్ వద్ద ఉంచాడు. ఈ క్రమంలో గత ముప్పై సంవత్సరాలుగా స్వరూపకు చెందిన ఆస్తి డాక్యుమెంట్లను తన వద్దనే ఉంచుకున్న దయానంద్ కాజేసేందుకు పథకం పన్నాడు. ఈ క్రమంలో దయానంద్ తన కుమారుడు ప్రత్యూష్‌ను స్వరూప ఆస్తికి గార్డియన్‌గా నియమించి అతడికి డాక్యుమెంట్లను అప్పగించాడు. ప్రస్తుతం స్వరూప, పంబి బాబూలాల్ పరిస్థితి దయనీయంగా ఉండటంతో ఆమెకు వైద్యం అందించేందుకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆమెకు మెరుగైన చికిత్స అందించేందుకు సదరు స్థలాన్ని విక్రయానికి పెట్టగా గార్డియన్‌గా ఉన్న ప్రత్యూష్ అడ్డు తగులుతున్నాడు. అంతే కాకుండా వృద్ధ దంపతులు ఉంటున్న అద్దె ఇంటికి వచ్చి చంపుతానని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ విషయమై స్థానికులు కల్పించుకొని ప్రశ్నిస్తే అక్కడ నుంచి పరారయ్యాడు. పంబి బాబులాల్ 100కు డయల్ చేసి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జీహెచ్ఎంసీ కౌన్సిల్ ఏర్పాటుకు సన్నాహాలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ) : జీహెచ్ఎంసీ కౌన్సిల్ ఏర్పాటుకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రెండు రోజుల కిందట మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పాలకమండలి ఏర్పాటు, స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఆలస్యం, కమిషనర్ రొనాల్డ్ రాస్ వైఖరిపై సీఎంకు వివరించారు. వెంటనే సీఎం స్పందించి కమిషనర్‌కు ఫోన్ చేసి ఆదివారం తనను కలవాలని ఆదేశించారు. దీనిపై కమిషనర్ సీఎంను కలిసే ప్రయత్నం చేసినప్పటికీ క్యాబినెట్ మీటింగ్, ఇతర కార్యక్రమాలలో బిజీగా ఉన్న కారణంగా కలవలేకపోయారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డిని కమిషనర్ కలిసే అవకాశం ఉన్నది. ఇదిలా ఉండగానే మేయర్ కౌన్సిల్ ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారు.

ధ్యానంలో మరమనిషి.. పరధ్యానంలో మనిషి

నార్సింగిలో హెచ్‌ఎండీపీ ఏర్పాటు చేసిన ఓ పార్కులో ఆదివారం కనిపించిన ఈ దృశ్యాన్ని నమస్తే క్లిక్‌మనిపించింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సిద్ధవైద్యం
★కిడ్నీలో రాళ్ళు - గాల్‌బ్లాడర్‌లో రాళ్ళు, పాంక్రియాసిస్‌లో రాళ్ళు మందులతో ఆశ్చర్యంగా కరిగిపోవును. డా।। శ్రీపాద బ్రహ్మచారి. ఫోన్: 9849374089, 9866843897. NT-NLG

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING
★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319706

FINANCIAL SERVICES
★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్
★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం।। గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

INVESTMENT
★ప్రముఖ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ & INFRA కంపెనీకి పెట్టుబడి కావలెను. Monthly Returns & Land రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 19/04-రామేశ్వరం 24 క్లే।; ★కాశీ యాత్ర-13/03, 23/03, 18/04, 23/04, 04/05, 19/05, 23/05, 02/06; ★ముక్తినాథ్ యాత్ర-28/03, 25/04; ★చార్‌ధామ్-12/05, 23/05, 26/05; ★అమరనాథ్-02/07, 16/07 @ 9908844377. NT-313879

PLOT FOR SALE

★289 yds. Open Plot for Sale: Mamatha Nagar, Rd. No. 2, Nagole, Less than 100 mtrs. from Inner Ring Road, Road side bit, Beside Jawed Habib. 9398142972. NT-319824

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255 NT-320380

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★షాద్‌నగర్ టౌనికి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★వీరభద్ర స్వామి టెంపుల్ దగ్గర వీరన్నగూడెంలో 180 గజాల ప్లాట్ సిమెంట్ బ్లాక్‌తో బౌండ్రివాల్, 2 గేట్లు & వాటర్ కలెక్షన్‌తో బొంతపల్లి కామన్, గుమ్మడిదల, సంగారెడ్డి. ఫోన్: 9989682521, 9170100500. NT-319814

LAND FOR SALE
★అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్: 1 ఎకర @ బోనగిరి యాదాద్రి జిల్లా, నియర్ వివేరా హోటల్ ప్రక్కన. సంప్రదించండి: 9848031695, 6303237570. NT-313882

FLAT FOR SALE

★2BHK W/F Ground Floor, 1137 Sft., 35.1 Sq.yds. UDS, Semi Gated 6yr. Old. Price-88LK, Slightly Negotiable @ Masjidbanda, Kondapur, Ph.No. 8978982622 & 9000321789. NT-319817

HOUSE FOR SALE

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

WANTED
jobs Apply Now!
★SIDS FARM Pvt. Ltd. ప్యాకింగ్ ఆపరేటర్ & స్టోర్ ఇన్‌చార్జ్ కావలెను. ఏదైనా డిగ్రీ, 0-2 సంవత్సరాల అనుభవం. జీతం: 12-25 వేలు. Ph: 9346621357, hr@sidsfarm.com NT-319822

★NCC Directorate Officers Mess is looking for One Clerk / Accountant, Two Cooks (Who can prepare all types of Food) and One Waiter. Applications to be submitted by 20 Feb., 2024. Contact No. 9501667912. NT-311072

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-319429-AII

లేడీ టెలికాలర్స్
★ఏ.ఎస్.రావ్ నగర్ నందు పని చేయుటకు "లేడీ టెలికాలర్స్" కావలెను. జీతం: 10K-12K + ఇన్సెంటివ్స్, వయస్సు: 25-35 సం।।లు. హాస్‌వైఫ్స్ కూడా అర్హులే. Ph: 6303919015. NT-313992

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్
★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటు